# కందిలి

www.kandilinews.com

న్యూస్.. దారిచూపే దీప శిఖ

శనివారం | 23.05.2026 సంపుటి: 01 | సంచిక: 255 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800




మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి



# సంక్షేమం..అభివృద్ధి..
# మహిళా సాధికారత!

3 లో

- ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలని స్పష్టం చేసిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- చెప్పిన మాటను తప్పక నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ విధానమన్న టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- కందిలో ఘనంగా ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం
- వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో స్టాళ్ల ప్రదర్శన
- కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ
- జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

---

### బిల్లులు ఫార్వర్డ్ చేసేందుకు...

## రూ.30వేలు లంచం డిమాండ్!

4 లో





### అమెరికా నుంచి వచ్చి...

# అధికారుల చుట్టూ ప్రదక్షిణలు!

- భూసమస్యను పరిష్కరించాలని జిన్నారం తహసీల్దారు కార్యాలయం ఎదుట 85 ఏళ్ల వృద్ధుడి నిరసన
- ధరణి వెబ్ సైట్ అందుబాటు తెచ్చే క్రమంలో రవిశంకర్ భూమిని ఇతరుల పేర్ల మీదకు మార్చిన అధికారులు
- సర్వే నంబరు 172లోని 4 బై నంబర్లలోని భూములనూ ఇలాగే వేరే వ్యక్తుల పేర్ల మీదకు మార్చిన తీరు
- ఏళ్లుగా తిరుగుతుంటే ఇప్పటి వరకు మూడు సమస్యలు పరిష్కరించిన అధికారులు
- మరో 14 గుంటల భూమి ఇప్పటికీ ఇతరుల పేరు మీదే
- ఇదే విషయమై అయిదు నెలల క్రితం అమెరికా నుంచి ఇండియాకు వచ్చిన రవిశంకర్
- ఇదిగో.. అదిగో అంటూ కాలయాపన చేయడానికే రెవెన్యూ అధికారులు పరిమితం
- తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసనకు దిగడంతో ఆఘమేఘాల మీద తప్పును సరిదిద్దిన ఉన్నతాధికారులు
- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ భూమి విషయంలో ఇదీ అధికారుల తీరు

2 లో



జిన్నారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కూర్చున్న రవిశంకర్



జిన్నారం తహసీల్దార్ కార్యాలయం

# అమెరికా నుంచి వచ్చి... అధికారుల చుట్టూ ప్రదక్షిణలు!

- భూసమస్యను పరిష్కరించాలని జిన్నారం తహసీల్దారు కార్యాలయం ఎదుట 85 ఏళ్ల వృద్ధుడి నిరసన
- ధరణి వెబ్ సైట్ అందుబాటు తెచ్చే క్రమంలో రవిశంకర్ భూమిని ఇతరుల పేర్ల మీదకు మార్చిన అధికారులు
- సర్వే నంబరు 172లోని నాలుగు బై నంబర్లలోని భూములనూ ఇలాగే వేరే వ్యక్తుల పేర్ల మీదకు మార్చిన తీరు
- ఏళ్లుగా తిరుగుతుంటే ఇప్పటి వరకు మూడు సమస్యలు పరిష్కరించిన అధికారులు
- మరో 14 గుంటల భూమి ఇప్పటికీ ఇతరుల పేరు మీదే
- ఇదే విషయమై అయిదు నెలల క్రితం అమెరికా నుంచి ఇండియాకు వచ్చిన రవిశంకర్
- ఇదిగో.. అదిగో అంటూ కాలయాపన చేయడానికే రెవెన్యూ అధికారులు పరిమితం
- తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసనకు దిగడంతో ఆఘమేఘాల మీద తప్పును సరిదిద్దిన ఉన్నతాధికారులు
- సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ భూమి విషయంలో ఇదీ అధికారుల తీరు

**కందిలి, పటాన్ చెరు**

ఆయన ఒక రిటైర్డ్ ఎంఈవో. ఉద్యోగ విరమణ తర్వాత అమెరికా వెళ్లారు. కుటుంబసభ్యులతో కలిసి అక్కడే ఉంటున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 85 ఏళ్లు. ఈ వయసులో రెవెన్యూ అధికారుల తీరు వల్ల ఆయన తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. తన భూ సమస్య పరిష్కరించాలంటూ ఏకంగా అమెరికా నుంచి వచ్చేసి మరీ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి. "నేను కొనుగోలు చేసిన భూమిని ఇతరుల పేర్ల మీద మార్చారు. దయచేసి సమస్య పరిష్కరించండి"అంటూ ఎర్రటి ఎండలో తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన దిగాల్సిన దయనీయ స్థితి. ఈ అంశమై 'కందిలి' అందిస్తున్న సమగ్ర కథనమిది.

**2007లో భూమి కొనుగోలు!**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్ గ్రామానికి చెందిన రవిశంకర్ గతంలో విద్యాశాఖలో పనిచేశారు. ఎంఈవోగా రిటైర్డ్ అయ్యారు. ఆయన 2007లో శివానగర్ లోని సర్వే నంబరు 172లోని నాలుగు బై నంబర్లలో భూమిని కొనుగోలు చేశారు. 2018లో ధరణి వెబ్ సైట్ అందుబాటులోకి తెచ్చే క్రమంలో రవిశంకర్ భూమిని ఇతర వ్యక్తుల పేర్ల మీదకు మార్చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన అప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అమెరికా నుంచి వచ్చి మరీ సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకోవాల్సిన దుస్థితి.

**మూడు పరిష్కారం..**
**మరో సమస్య అలాగే!**

సర్వే నంబరు 172 లో రవిశంకర్ భూములు కొనుగోలు చేయగా... రెండు బైనంబర్లోని భూమిని తిరిగి అమ్మిన వారి పేరిట మార్చేశారు. రెండు బై నంబర్లలోని భూమిని సంబంధం లేదని వ్యక్తుల పేర్ల మీద నమోదు చేశారు. తిరగ్గా తిరగ్గా మూడు సమస్యలు పరిష్కరించారు. మరో బై నంబరులో ఉన్న 14 గుంటల భూమి ఇతరుల పేరిటే ఉండిపోయింది. ఈ సమస్య పరిష్కరించాలంటూ అయిదు నెలల క్రితం అమెరికా రవిశంకర్ వచ్చారు. నెలలు గడిచినా సమస్యకు అధికారులు పరిష్కారం చూపలేదు.



ఇదేం పద్ధతి అంటూ అధికారులతో ఫోన్ లో మాట్లాడుతున్న రవిశంకర్ బంధువు, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్

**గ్రీన్ కార్డు రద్దవుతుందంటూ..!**

తన సమస్యను పరిష్కరిస్తే తిరిగి అమెరికా వెళ్లిపోతానంటూ రవిశంకర్ పదే పదే అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయినా వారు పెద్దగా స్పందించలేదు. ఆ చేద్దాం.. చూద్దాం.. అయిపోతుందిలే అనే ధోరణిని ప్రదర్శించారు. మరికొన్ని రోజుల్లో అమెరికాకు వెళ్లకుంటే తన గ్రీన్ కార్డు రద్దయిపోతుందనే ఆవేదనతో రవిశంకర్ చివరకు జిన్నారం తహసీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసనకు దిగారు.

**ఆఘమేఘాల మీద..**
**తప్పును సరిదిద్దే ప్రయత్నం!**

అమెరికా నుంచి వచ్చిన రవిశంకర్ ఓపిక నశించి, జిన్నారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసనకు దిగడంతో ఉన్నతాధికారులు స్పందించారు. ఆయన కొనుగోలు చేసిన భూమిని తిరిగి ఆయన పేరిట మార్చేందుకు ఆఘమేఘాల మీద చర్యలు తీసుకున్నారు. మరి ఇంతకాలం ఎందుకు ఆయన సమస్యను పరిష్కరించే విషయంలో అధికారులు చొరవ తీసుకోలేదో వారికే తెలియాలి.

**తీవ్రస్థాయిలో**
**విమర్శలు!**

అధికారుల పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమస్థాయిలో సరిదిద్దే సమస్యలను కూడా వారు పట్టించుకోవడం లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవిశంకర్ లాగా ఎందరో పట్టాదారులు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నారని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల కోసం వచ్చేవారు ఇబ్బందుల పాలు కాకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.






# సంక్షేమం..అభివృద్ధి..
# మహిళా సాధికారత!

- ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలని స్పష్టం చేసిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- చెప్పిన మాటను తప్పక నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ విధానమన్న టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- కందిలో ఘనంగా ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం
- వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో స్టాళ్ల ప్రదర్శన
- కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ
- జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

**కందిలి, సంగారెడ్డి**

సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారికత, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన బాసటగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది సమీపంలోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**అన్ని వర్గాల అభ్యున్నతి దిశగా!**

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలబడటం ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబ సంక్షేమానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అవసరమని, ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించేలా నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గతేడాది వెయ్యి ప్రీప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయగా, అందులో జిల్లాలోనే సుమారు 130 పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

**మాట ఇస్తే.. నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం!**

"రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. ఆరుగ్యారంటీలను ప్రజలకు సమర్థంగా అందిస్తోంది. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం దక్కలా పథకాలను అమలు చేస్తోంది. ఇదే స్ఫూర్తిని రానున్న రోజుల్లోనూ కొనసాగిస్తామ"ని టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు.

కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఈ సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి అందజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అతిథులు, అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, సీడీసీ ఛైర్మన్ రామ్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం.ఏ. ఫహీమ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభు, అదనపు కలెక్టర్ పాండు, సంగారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.














# కేంద్ర కారాగారంలో.. మామిడి పండ్ల వేలం!

- రూ.1.80లక్షలకు దక్కించుకున్న వ్యాపారి మహ్మద్ నసీర్ పాషా

**కందిలి, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో ఉన్న కేంద్ర కారాగారం ప్రాంగణంలోని మామిడి తోటలో పండ్లను వేలం శుక్రవారం వేలం వేశారు. ఈ బహిరంగం వేలంలో 20 మంది వరకు పండ్ల వ్యాపారులు పాల్గొన్నారు. మహ్మద్ నసీర్ పాషా అనే వ్యాపారి అత్యధికంగా రూ.1.80లక్షలు చెల్లించేందుకు అంగీకరించి, వేలం పాట దక్కించుకున్నారు. ఈ మేరకు కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ సంతోష్ రాయ్ వివరాలు వెల్లడించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ సుదర్శన్



నర్సాపూర్ లోని ఏడీఈ కార్యాలయం

# బిల్లులు ఫార్వర్డ్ చేసేందుకు... రూ.30వేలు లంచం డిమాండ్!

- రూ.25వేలు ఇస్తానని బతిమిలాడిన కాంట్రాక్టరు
- ఇదే విషయాన్ని ఏసీబీ అధికారులకు చెప్పిన బాధితుడు
- రూ.25వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన నర్సాపూర్ ఏడీఈ (విద్యుత్ శాఖ) ముద్దం రమణారెడ్డి

కందిలి, నర్సాపూర్



మరో అవినీతి చేప ఏసీబీ అధికారులకు చిక్కింది. విద్యుత్ శాఖలో చేసిన పనుల బిల్లులు ఫార్వర్డ్ చేయడానికి రూ.30వేలు డిమాండ్ చేసిన ఏడీఈ రమణారెడ్డిని ఏసీబీ అధికారులు పక్కా స్కెచ్ వేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

**11 బిల్లుల కోసం.. లంచం డిమాండ్!**

విద్యుత్ శాఖకు సంబంధించి నర్సాపూర్ ఏడీఈ కార్యాలయంలో పరిధిలో కాంట్రాక్టరు ఒకరు వివిధ రకాల పనులు చేశారు. 2022- 2025 మధ్యకాలంలో చేసిన ఈ పనులకు సంబంధించి 11 బిల్లులు రావాల్సి ఉంది. వీటిని ఫార్వర్డ్ చేయాలంటే తనకు రూ.30వేలు ఇవ్వాలంటూ నర్సాపూర్ ఏడీఈ రమణారెడ్డి లంచం డిమాండ్ చేశారు. బేరమాడగా రూ.25వేలు ఇస్తే, బిల్లులు ఫార్వర్డ్ చేస్తానని అధికారి ఒప్పుకున్నారు.

**ఏసీబీని ఆశ్రయించిన.. కాంట్రాక్టరు!**

తనకు రావాల్సిన రూ.3.13లక్షలు బిల్లులు క్లియర్ కావాలంటే ఏడీఈ రమణారెడ్డి లంచం అడుగుతున్నారంటూ కాంట్రాక్టరు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో వారు రంగంలోకి దిగారు. కాంట్రాక్టరు నుంచి ఏడీఈ రమణారెడ్డి రూ.25వేలు లంచం తీసుకుంటుండగా, వల పన్ని పట్టుకున్నారు.

**లంచం అడిగితే.. 1064 ద్వారా సమాచారం ఇవ్వండి**

ప్రభుత్వ కార్యాలయాల్లో పని పూర్తి చేయడానికి ఎవరైనా లంచం అడిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. 1064 నంబరు ద్వారా వివరాలు ఇవ్వాలని కోరుతున్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు, ఇతర వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేస్తున్నారు.

**తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన శశికళ యాదవ్ రెడ్డి శుక్రవారం పటాన్‌చెరు లయన్స్ క్లబ్ ఛైర్మన్, మాజీ జడ్పీటీసీ మాదిరి జైపాల్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైపాల్ ముదిరాజ్ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మహిళా సంక్షేమం, మహిళల హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత కోసం ఆమె చేపట్టే సేవలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు, మతిన్, జనార్ధన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అనిరుధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

కందిలి, పటాన్ చెరు



# సదాశివపేటలో.. జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం!

- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్న టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కందిలి, సంగారెడ్డి**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివపేట పట్టణంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. సన్న వడ్లకు బోనస్, రైతు భరోసా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఇతర పార్టీల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, సీడీసీ ఛైర్మన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంది కృష్ణ, సదాశివపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్య నారాయణ, వైస్ ఛైర్ పర్సన్ రేణుక చిరంజీవి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# చివరి ధాన్యపు గింజ వరకు... ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది!


- అన్నదాతలూ.. మీరు అధైర్యపడకండి
- కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి మద్దతు ధర దక్కించుకోండి
- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**కందిలి, సంగారెడ్డి**

చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. శుక్ర వారం కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి, కొండాపూర్ గ్రామాలలోని జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జొన్నలకు ప్రభుత్వం రూ. 2,699 మద్దతు ధర కల్పిం చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని వివరించారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రతి ఒక్కరు ధ్యానాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలన్నారు.

**72 గంటల్లో..ఖాతాల్లోకి నగదు!**

రైతులు ధాన్యం తీసుకువచ్చే సమయంలో వ్యవసాయ విస్తరణ అధికారి నుంచి పంట సాగు ధృవీకరణ, పట్టా పాస్ బుక్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని రావాలని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సూచించారు. ధాన్యం విక్రయించిన 72 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభు, సొసైటీ ఛైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నర్సింహా రెడి, నర్సింలు, వెంకటేశం గౌడ్, జకీర్, ప్రభుదాస్, విఠల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కందిలి
న్యూస్.. దారిచూపే దీప శిఖ
www.kandilinews.com




# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు!





- **ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు.**
- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**కందిలి, పటాన్ చెరు**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని వివరించారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సహకారం, పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు.. కార్మికుల వేతనాలను సవరించాలి!

- **సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

కందిలి, సంగారెడ్డి: తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలను సవరించి పెంచాలని సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుకూలంగా కార్మికుల కనీస వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన ధరలకు అనుకూలంగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డాక్టర్ అక్రాయిడ్ ఫార్ముల ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన జీతాలు దేనికి సరిపోవని విమర్శించారు. గతం కంటే వేతనం తగ్గుతుందన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26వేలు సవరించి పెంచాలన్నారు.

Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com